# శ్రీ నారద భక్తిసూత్రములు



: వ్యాఖ్యాత :

'అభినవ వ్యాస' 'జ్ఞాన ప్రపూర్ణ'

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు

: వ్యవస్థాపకులు :

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలురిపేట

Contact : +91 80085 39770 / 08647 254716

+91 98862 65225

Website : www.srichalapathirao.com

# శ్రీ నారద భక్తిసూత్రములు

శ్లోకం 01 నుండి 24 వరకు - అధ్యాయం 1 - (24 శ్లోకములు) - ఉపోద్ఘాతం
శ్లోకం 25 నుండి 33 వరకు - అధ్యాయం 2 - (09 శ్లోకములు) - స్వరూపం
శ్లోకం 34 నుండి 50 వరకు - అధ్యాయం 3 - (17 శ్లోకములు) - సాధనం
శ్లోకం 51 నుండి 66 వరకు - అధ్యాయం 4 - (16 శ్లోకములు) - లక్షణం
శ్లోకం 67 నుండి 84 వరకు - అధ్యాయం 5 - (18 శ్లోకములు) - మహిమ

RAO.COM

: వ్యాఖ్యాత :

**'అభినవ వ్యాస' 'జ్ఞాన ప్రపూర్ణ'**

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు



: వ్యవస్థాపకులు :

**ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట**

Contact : +91 80085 39770 / 08647 254716

+91 98862 65225

## గురుదేవుల పరిచయము

శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు 1946 సెప్టెంబర్ 12 వ తేదీన గుంటూరు జిల్లా తుర్లపాడు గ్రామంలో జన్మించారు. తండ్రి వీరరాఘవయ్య, తల్లి పుల్లమ్మ. వీరి నివాసం చిలకలూరిపేట. ప్రాధమిక విద్య తుర్లపాడు గ్రామంలోను, ఉన్నత విద్య చిలకలూరిపేట లోను అభ్యసించి, బాపట్ల వ్యవసాయ కళాశాల నుండి B.Sc. (Ag.) ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

పూవు పుట్టగానే పరిమళిస్తుందనే నానుడి ప్రకారం 4 సంవత్సరాల వయస్సు నుండి 8 సంవత్సరాల వయస్సు వరకు వీరి నోటి నుండి ఏ వాక్కు వస్తే అలాగే జరిగేది. పూర్వ జన్మ సంస్కారం వల్ల వీరు 12 సంవత్సరాల వయస్సు నుండే రామాయణ, భారత, భాగవత గ్రంధాలను, పురాణాలు – ప్రబంధాలను అధ్యయనం చేయటం ప్రారంభించారు. ప్రత్యేకంగా మహాభారతంపై విశేషమైన ఆసక్తి కలిగి, 20 సంవత్సరాలకు పైగా ఆంధ్ర మహాభారతం, సంస్కృత మహాభారత గ్రంధాలపై తీవ్ర పరిశోధనలు గావించి, చిలకలూరిపేటలో 1988 నుండి 1992 వరకు ధారావాహిక ప్రవచనములు చేసి, శ్రోతల ప్రశ్నలకు అప్పటికప్పుడే జవాబులిస్తూ వారికి సందేహనివృత్తి గావించారు.

1990 నుండి చిలకలూరిపేట చిన్మయ మిషన్ కార్యదర్శిగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను, హోమాలను, పూజలను, గీతాజ్ఞాన యజ్ఞాలను, సత్సంగాన్ని నిర్వహించారు. 1994 లో *ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాన్ని* స్థాపించి, ప్రసన్న బండ్లమాంబ శ్రీ రాజమాతాదేవి వారిచే ప్రారంభింపజేశారు. అప్పటి నుండి ప్రతిరోజూ సత్సంగము, ప్రతి నెల గీతాపారాయణలతో బాటు శ్రీకృష్ణ జన్మాష్టమి, గీతాజయంతి, శంకరాచార్య జయంతి, రమణమహర్షి జయంతి, ఆషాఢ – కార్తీక – మాఘ – వైశాఖ పౌర్ణమిల యందు ఆధ్యాత్మిక సదస్సులు, జన్మదినోత్సవం, విజ్ఞానయాత్రలు, వనసమారాధనలు, ధ్యానతరగతులు, వార్షికోత్సవం మొదలగు అనేక కార్యక్రమాలను జరుపుకొనుటలోను,

Sample : WWW.SRICHALAPATHIRAO.COM



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

నిరంతర జప, ధ్యాన, ఆత్మవిచారణ, సాక్షీభావన, బ్రహ్మనిష్ఠ మౌన సాధనలతో, పూర్తి ఆధ్యాత్మిక జీవితాలను గడుపుటలోను, మాకు సదా మార్గదర్శకులుగా ఉండి మా వెన్ను తట్టి, చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న కర్మయోగులు, జ్ఞాన ప్రపూర్ణులు మా గురుదేవులు.

భగవంతుడు నిర్దేశించిన బాటలో పయనిస్తూ, తనలో నిక్షిప్తమైయున్న ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పదిమందికీ పంచాలనే సంకల్పంతో 1996 నుండి వివిధ పట్టణాలలో ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞముల ద్వారా భగవద్గీత, ప్రకరణ గ్రంధాలైన శంకరాచార్యుల వారి భజగోవిందం, తత్వబోధ, ఆత్మబోధ, వివేకచూడామణి, అద్వైతసారం, దక్షిణామూర్తి స్తోత్రం, అపరోక్షానుభూతి, శ్రీ సదాశివ బ్రహ్మేంద్ర స్వాముల వారి ఆత్మవిద్యావిలాసం, శంభు నటనం, భగవాన్ శ్రీ రమణ మహర్షుల వారి ఉపదేశసారం, నారద భక్తిసూత్రములు, బ్రహ్మ సూత్రములు, ఇంకా రామాయణ, భారత, భాగవతములు, అలాగే ఈశ, కేన, కఠ, ముండక, కైవల్య, తైత్తి రీయ, సూర్య, మొదలగు ఉపనిషత్తుల పైనను ప్రవచనములు చేస్తూ జ్ఞాన సుగంధాలను నలువైపుల ప్రసరింపజేస్తున్నారు. ఇప్పటి వరకు చిలకలూరిపేట, విజయవాడ ధర్మల్ పవర్ స్టేషన్, రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్, వినుకొండ, శ్రీశైలం, కాశీ, తిరువణ్ణామలై, నెల్లూరు, బాపట్ల మొదలగు చోట్ల 145 ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞములను చేశారు. 1998 లో వి.టి.పి.యస్.ఎ. కాలనీ యందు 108 హోమకుండాలతో వాసుదేవ మహాయజ్ఞాన్ని నిర్వహించారు.

1993 లో భగవద్గీత ముగింపు సందర్భంగాను, 2001 లో వివేక చూడామణి ముగింపు సందర్భంగా చిలకలూరిపేటలోను; 1999 లో భగవద్గీత ముగింపు సందర్భంగాను, 2002 లో వివేక చూడామణి ముగింపు సందర్భంగా వి.టి.పి.యస్.లోను శిష్యులందరూ గురుదేవులను ఘనంగా సన్మానించారు. 2006 లో 100 జ్ఞాన యజ్ఞాలు పూర్తిగావించిన సందర్భంగా శిష్యులందరూ కలసి 'జ్ఞానప్రపూర్ణ' బిరుదుతోను, 2011 లో

Sample : WWW.SRICHALAPATHIRAO.COM

మహాభారత పరిశోధనలో గురుదేవుల కృషికి 'అభినవ వ్యాస' బిరుదుతోను గురుదేవులను సత్కరించటం జరిగింది.

1994 లో సామాన్యులకు కూడా వేదాంత విషయాలు సులభంగా అర్ధమయ్యే రీతిలో గురుదేవులు 'కర్మసిద్ధాంతం' అనే చిన్న గ్రంధాన్ని రచించి ప్రచురింపజేశారు. తిరిగి 2002 లోను, 2008 లోను, 2009 లోను పునర్ముద్రణ జరిగింది. 1998 లో శుక్ల యజుర్వేదమునందలి 'ఈశావాస్యోపనిషత్తు' పై అందరికి అర్ధమయ్యే విధంగా సరళమైన, వాడుకభాషలో విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. 1999 లో శంకరాచార్యుల వారి 'భజగోవిందం' పై అందరికీ అతి సులభంగా అర్ధమయ్యే విధంగా, ఎంతో వివరంగా, వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. తిరిగి 2009 లో ద్వితీయ ముద్రణ జరిగింది.

'భగవద్గీత' అనగానే "అమ్మో! అది మనలాంటి సామాన్యులకు కాదు" అనుకొనేవారు "భగవద్గీతను ఇంత తేలికగా అర్ధం చేసుకోగలమా?" అనుకొనేటట్లు ప్రవచనములు చేస్తున్న గురుదేవులు 2011 లో 1,2 అధ్యాయములను ప్రచురింపచేశారు. ఇప్పుడు 2012 లో భగవాన్ రమణ మహర్షుల "ఉపదేశసారము"నకు, సామవేదం నుండి గ్రహించబడిన కేనోపనిషత్తుకు విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింప చేశారు. ఇవిగాక ప్రస్తుతం నారదభక్తి సూత్రాలపై, శంకరాచార్యుల వారి ఆత్మబోధ, దక్షిణామూర్తి స్తోత్రంపై ఎంతో వివరణాత్మకంగా, సోదాహరణంగా, విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింప జేస్తున్నారు.

ఇవి గాక విజయవాడ నుండి వెలువడే *ధ్యానమాలిక* మాసపత్రికలో 2008 నుండి భగవద్గీతను, 2009 నుండి మహాభారతమును ధారావాహికంగా ప్రచురిస్తున్నారు. ఇక దేశవిదేశాలలో నున్న తెలుగువారు ఈ జ్ఞానాన్ని గ్రహించటానికి వీలుగా

Sample WWW.SRICHALAPATHIRAO.COM

www.srichalapathirao.com పేరుతో ఒక వెబ్ సైట్ ను ప్రారంభించటం జరిగింది. దీని ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానపీఠం కార్యక్రమాలను, గురుదేవుల ప్రవచనాలను, గురుదేవుల వివిధ రచనలను, భజనలు, కీర్తనలను వినవచ్చును, చదువవచ్చును, డౌన్లోడ్ చేసుకొనవచ్చును. ఇక వివిధ గ్రంధాలపై గురుదేవుల ప్రవచనములను సి.డి.ల రూపంలోను, వీడియో DVD ల ద్వారా అందిస్తున్నారు.

ముందు ముందు మోక్షమార్గంలో పయనించే ఎందరికో మార్గ నిర్దేశనం చేయగల ఎన్నో గ్రంధాలు ముముక్షు జనావళిని తరింపజేయుటకు అందుబాటులోనికి రావాలని, అందుకు త్యాగధనులైన భక్తులు, సాధకులు, మోక్షార్ధులు ముందుకు రాగలరని భగవంతుని మనసారా ప్రార్ధిస్తున్నాను.

జ్ఞాన సూర్యునిలా ప్రకాశిస్తూ, నిస్వార్ధంగా తన సేవలను అందిస్తున్న కర్మయోగి, సనాతనమైన వైదిక ధర్మాన్ని ప్రచారం చేస్తూ, మాకు మార్గదర్శకులైన భగవంతుని ముద్దుబిడ్డ మా గురుదేవులను పరిచయం చేసే భాగ్యం నాకు కలిగించినందులకు భగవంతునికి శతసహస్ర వందనములు సమర్పించుకుంటున్నాను.

– శ్రీమతి రావూరి అన్నపూర్ణ

కార్య నిర్వాహక అధ్యక్షులు,

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట

## తొలిపలుకు

Sample : WWW.SRICHALAPATHIRAO.COM

సాధారణంగా మనం ఇష్టమైన వస్తువునో, ఇష్టమైన వ్యక్తినో ప్రేమిస్తూ ఉంటాము. కొందరికి స్వీటు ఇష్టం, కొందరికి హాటు ఇష్టం; కొందరికి సొమ్ములంటే ప్రేమ, కొందరికి డబ్బంటే ప్రేమ. కొందరికి భార్యపై ప్రేమ, కొందరికి భర్తపై ప్రేమ, కొందరికి బిడ్డలపై ప్రేమ, కొందరికి తల్లిదండ్రులపై ప్రేమ. అసలు ఇలా మనకు ఒక వస్తువుపై గాని – ఒక వ్యక్తిపై గాని ప్రేమ ఎందుకు కలుగుతుంది? ఆ వస్తువులో లేదా వ్యక్తిలో మంచి సుగుణాలుంటే, మనకు ఆనందం కలిగించే గుణాలుంటే, ప్రేమ కలుగుతుంది. అలాంటి సుగుణాలరాశి మనదే అని తెలిసినప్పుడు ఆప్రేమ మరింత పొంగి పొర్లిపోతుంది. అయితే – – – –ఈ ప్రేమలు శాశ్వతమా? ఎప్పుడూ ఇలాగే ఉంటాయా?

లౌకికమైన వస్తువులలోగాని, వ్యక్తులలోగాని ఉండే గుణాలు – అవి మంచివిగాని, చెడ్డవిగాని కొంతకాలానికి మారిపోతూ ఉంటాయి. గుణాలు మారుతుంటే గుణాలను బట్టి కలిగిన ప్రేమ కూడా మారిపోతూ ఉంటుంది. భార్య భర్తమాట వింటూ అనుకూలవతిగా ఉన్నప్పుడు భర్తకెంతో ప్రేమ. ఆమెలో మార్పువచ్చి భర్తమాటకు ఎడ్డెం అంటే తెడ్డెం అన్నప్పుడో? అతడి ప్రేమ కూడా కనిపించకుండా పోతుంది. రోజూ బిచ్చం వేస్తుంటే ఆమె మహాతల్లి. ఒకరోజున వేయకపోతే, తిడితే ఒట్టి దుర్మార్గురాలు. అంటే లౌకిక

Sample : WWW.SRICHALAPATHIRAO.COM

వస్తువులపై – వ్యక్తులపై గల ప్రేమలు శాశ్వతం కాదు, నిత్యంకాదు. ఈరోజు ప్రేమించినవాటిని రేపు ద్వేషిస్తాం. ఈనాడు ద్వేషించిన వాటిని రేపు ప్రేమిస్తాం. కాని మనం ప్రేమించే వస్తువు అలౌకికవస్తువు, పారమార్ధికవస్తువు, నిత్యవస్తువు ఐతే అందులోని గుణాలు నిత్యమైనవి ఐతే, మార్పుచెందనివి ఐతే వాటిపై ప్రేమ కూడా నిత్యమే అవుతుంది. మార్పుచెందటం జరగదు. ఆ ప్రేమ శాశ్వతం. అట్టి శాశ్వత వస్తువును గురించి తెలుసుకుంటున్నకొద్దీ దానిపై ప్రేమ అధికమవుతుంది. ఆ వస్తువును ఎలాగైనా పొందాలని, స్వంతం చేసుకోవాలని అనిపిస్తుంది. దాని కోసం ఏ త్యాగం చెయ్యాలన్నా వెనుకాడే ప్రసక్తే ఉండదు. ప్రేమ ఉన్నచోట త్యాగం ఉంటుంది. త్యాగాన్నిబట్టే ప్రేమ ఏమిటో తెలిసిపోతుంది. మనబిడ్డలపై ఎంతో ప్రేమగనుక మన నోటిదగ్గర పెట్టుకోబోతున్న ఇష్టమైన వస్తువును బిడ్డకిస్తాం, తినిపిస్తాం. మనకు అంత ప్రేమ లేనప్పుడే మీనమేషాలు లెక్కబెడతాం. వీలయితే తప్పించుకుందాం అనుకుంటామే గాని త్యాగం చెయ్యలేము. చిన్నప్పుడు తల్లిదండ్రులమీద ఎంత ప్రేమ ఉన్నా, వారు మన మీద ఆధారపడ్డప్పుడు ఆ ప్రేమ కాస్తా తరిగిపోతుంది. వారి కోసం ఏ త్యాగం చెయ్యలేము. నోరు తెరిచి అడిగినా తిరస్కరిస్తాము. అదే భార్య అడిగితే? భర్త అడిగితే? – – –

Sample : WWW.SRICHALAPATHIRAO.COM



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

ఇప్పుడు నిత్యుడు; శాశ్వతుడు; కర్మఫలప్రదాత, మనందరికీ కావలసిన గాలి, నీరు, వెలుతురు, భూమి, ఆకాశం, ఆహారం అన్నింటిని ఇచ్చి మనను పోషించేవాడు, తిన్నఆహారాన్ని అరిగించేవాడు ఐన పరమాత్మను గురించి తెలుసుకున్నప్పుడు ఆయనపై ప్రేమ కలుగుతుంది. ఆయనను మన స్వంతం చేసుకోవాలనిపిస్తుంది. అందుకోసం ఎంతటి త్యాగమైనా చేయాలనిపిస్తుంది. ఎంతటి శ్రమకైనా, ఎంతటి ఖర్చుకైనా, ఎంత సమయాన్ని కేటాయించటానికైనా వెనుకాడం. అదే నిజమైన భక్తి. భగవంతునిపై తరగని ప్రేమయే భక్తి.

నారదమహర్షి పరమ భక్తాగ్రేసరుడు. నిజమైన భక్తిలో స్వార్థం ఉండదు. ఇతరులకు మేలుచేయాలని, ఇతరులకు హితం కలిగించాలని అందుకోసం తనకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదనిపిస్తుంది. నారదుడు ఎప్పుడూ లోకకళ్యాణం కోసమే తపించిపోయేవాడు. నిరంతర నారాయణ నామస్మరణతో దేహమంతా మంత్రమయమైపోయిఉంది. అట్టి నారదునికే ఒకసారి తానూ గొప్ప భక్తుడననే అహంకారం కలిగింది. అందరి హృదయాలలో నివాసముండే పరమాత్మకు అందరి విషయాలు తెలుస్తూనే ఉంటాయి గదా!

ఒకనాడు శ్రీకృష్ణ దర్శనార్థం ద్వారకానగరానికి వచ్చాడు నారదుడు. అదే సమయానికి శ్రీకృష్ణ పరమాత్మకు ఎక్కడలేని తలనొప్పి వచ్చిందట. నారద

Sample: WWW.SRICHALAPATHIRAO.COM



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

మహర్షి కుశల ప్రశ్నలు వేస్తూ స్వామి యొక్క బాధను తెలుసుకొని తగిన ఔషధము సేవించమన్నాడు. ఎక్కడా దొరకటం లేదు – ఏం చేసేది? అన్నాడు భగవానుడు. అదేమిటో చెప్పు నేను ముల్లోకాలు తిరుగుతుంటానుకదా! వెతికి తెస్తానన్నాడు నారదుడు. ఆ! ఏమీ లేదు, నాపై అచంచల భక్తి గల భక్తుల పాదధూళిని గనుక బాగా పట్టిస్తే తగ్గిపోతుందట. రుక్మిణితో సహా నా అష్ట భార్యలెవ్వరూ పాదధూళి ప్రసాదించటంలేదు; అన్నాడు శ్రీకృష్ణుడు. "అవును వారి పాదధూళి నీకిచ్చినచో వారికి పాపమేగద!" అన్నాడు నారదుడు. అందుకే గదా ఈ శిరోవేదనకు మందులేదంటున్నది అన్నాడు శ్రీ కృష్ణుడు. సరే! నేను గోకులానికి వెళ్లివస్తాను. అక్కడ గోపికలు గొప్ప భక్తులుకదా! అని బృందావనం బయలు దేరాడు నారదుడు. నారదుని చూచి గోపికలంతా చుట్టూ చేరి స్వామి యొక్క క్షేమాన్ని అడుగగా – నారదుడు విషయాన్ని బయటపెట్టాడు. వెంటనే గోపికలంతా యమునాతీరానికి వెళ్లి అక్కడి మట్టిని నీటితో తడిపి కాళ్ళతో త్రొక్కి దానినంతటినీ బస్తాలకెత్తించి తీసుకొని పొమ్మన్నారట. అంతట నారదుడు "మీరు ఇలాంటి పని చేస్తున్నారే ఘోరనరకం వస్తుందని – తెలుసా?" అన్నాడట. దానికి గోపికలు "దీనితో స్వామికి శిరోవేదన తప్పిపోతుందన్నావుగదా! స్వామికి ఆరోగ్యం చిక్కి ఆయన ఆనందంగా ఉంటాడంటే మేము ఎంతటి ఘోర నరకానికైనా వెళ్తాం. మాకు ఏమి జరిగినా

Sample : WWW.SRICHALAPATHIRAO.COM



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

ఫరవాలేదు, మేము ఏమైనా పర్వాలేదు", అన్నారట గోపికలు. దానితో నారదునికి సిగ్గువేసి తలవంచాడట. ఎంతో భక్తుడననే గర్వంకల తాను, తన శ్రేయస్సునే చూచుకున్నాడుగాని స్వామి శ్రేయస్సును పట్టించుకోలేదు. కాని స్వామి శ్రేయస్సు కోసం తమకెంతటి దు:ఖం కలిగినా పట్టించుకోలేదు గోపికలు. కనుక తనకన్నా గోపికలే భక్తిలో ఎంతో మిన్న, వారే నిజమైన భక్తులు అని నిశ్చయించుకొని ఆ గోపికల యొక్క భక్తిని లోకానికి వెల్లడించాలని – ఆ భక్తి యొక్క స్వరూప, స్వభావాలేమిటో ప్రకటించాలని భావించి ఈ భక్తిసూత్రాలను రచించాడట.

వ్యాసమహర్షి ఉపనిషత్తులసారాన్ని బ్రహ్మసూత్రాలుగా ప్రకటిస్తే, నారదమహర్షి జ్ఞానసారమైన భక్తిని భక్తిసూత్రాలుగా ప్రకటించాడు. ఈ విధంగా నారదమహర్షి చేత భక్తిసూత్రములు ప్రకటింపబడినవి. ఇట్టిదియని తెలియజేయుటకు సాధ్యంకాని భక్తిని – అనుభవజ్ఞానంతో – పరమ భక్తాగ్రేసరుడైన నారదుడు గోపికల భక్తిని దృష్టాంతముగా చూపుతూ భక్తిసూత్రాలుగా ప్రకటిస్తున్నాడు. ఐదు అధ్యాయాలతో 84 సూత్రాలతో ఉన్న ఈ చిన్ని గ్రంధం నారదమహర్షి ముఖత వెలువడినది గనుక విషయంలో ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ఒక పరమభక్తాగ్రేసరుడు భక్తిని గురించి చెబుతుంటే వినటం – తెలుసుకోవటం ఒక అద్భుత అనుభూతి.

Sample : WWW.SRICHALAPATHIRAO.COM

# మొదటి అధ్యాయం

**సూత్రం : 1 : అథాతో భక్తిం వ్యాఖ్యాస్యామః ||**

అథః = ఇప్పుడు (ఇక ); అతః = అందువల్ల-(కాబట్టి);

భక్తిం = భక్తిని గూర్చి (భక్తి తత్వాన్ని గూర్చి); వ్యాఖ్యాస్యామః = చెబుతాము;

**భావం :-** ఇప్పుడు అందువల్ల భక్తిని గూర్చి వివరిస్తాము.

**వ్యాఖ్య :-** ఏ వేదాంత శాస్త్రగ్రంథమైనా "అథ" తో ప్రారంభించటం శిష్టాచారం, శాస్త్రనీతి. అథ అనేది మంగళవాచకం. వ్యాసమహర్షి బ్రహ్మసూత్రాలను కూడా ఈ పదంతోనే ప్రారంభించాడు. బ్రహ్మసూత్రాలలో మొదటి సూత్రం – "అథాతో బ్రహ్మ జిజ్ఞాసా"

**అథః** :- అథ అనే పదం అధికారాన్ని లేదా అర్హతను, యోగ్యతను సూచించే పదం. ఎవరికైనా ఏదైనా విషయాన్ని నేర్చుకోవాలంటే అర్హత కావాలి. అధికారం కావాలి. మరి ఈ భక్తిసూత్రాలను తెలుసుకోవాలన్నా అర్హత కావాలి. ఏమిటి ఆ అర్హత? ఏ విషయాన్నైనా చక్కగా తెలుసుకోవాలంటే –

- ఆ విషయాన్ని తెలుసుకోవాలనే (తీవ్ర) తపన, కోరిక ఉండాలి.
- ఆ విషయాన్ని చెబుతుంటే చక్కగా విని గ్రహించే నేర్పు ఉండాలి.
- శాస్త్రాన్ని తెలుసుకొనుటకు అనుకూలమైన పరిస్థితులుండాలి.
- గురువచనమునందు, శాస్త్రవచనమునందు శ్రద్ధ(విశ్వాసం) ఉండాలి.

ఆధ్యాత్మిక జ్ఞానాన్ని తెలుసుకోవాలంటే గొప్ప అర్హత కావాలి. అయితే భక్తి మార్గమును తెలుసుకొనుటకు అంతటి యోగ్యత అక్కర్లేదు. ఎందుకంటే–



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

✓ ఇది సులభ మార్గం. ఎవ్వరినీ "దీనికి నీవు అర్హుడవు కాదు" అని తిరస్కరించాల్సిన పనిలేదు.

✓ భగవంతుని యందు విశ్వాసం ఉంటే చాలు.

✓ దీనికి చదువుగాని – పాండిత్యం గాని అక్కరలేదు. పరమపాపి ఐనా సరే భక్తి మార్గాన పయనించటానికి అర్హుడే.

అందుకే గీతలో 9 వ అద్యాయంలో –

శ్లో|| అపి చేత్సు దురాచారః భజతే మామనన్యభాక్ |
సాధురేవస మంతవ్యః సమ్యగ్ వ్యవసితోహి సః ||

– పరమ దుర్మార్గుడైనా సరే నాయందు భక్తి కలిగి ఉంటే అతడు సాధుపురుషుడే అవుతాడు అని భగవంతుడు తెలియజేసినది. కనుక తెలియక తప్పు చేసినవారైనా స్వభావరీత్యా దుష్కర్మలాచరించేవారైనా — ఎవరైనాసరే భగవంతుని శరణు కోరితేచాలు, వారు సాధుపురుషులే అవుతారు.

కనుకనే నందనారు, కన్నప్ప, సక్కుబాయి, మీరాబాయి, రామదాసు, ఎందరో భక్తితో కృతార్థులయ్యారు. అజామీళుడు, రత్నాకరుడు, మొదలగువారు పాపాత్ములుగా ఉండి భక్తులైనారు. అక్షరంముక్క రాకపోయినా కబీరు, నానక్, తుకారాం మొదలగు వారు పరమ భక్తాగ్రేసరులయ్యారు.

అధః = ఇప్పుడు (ఇక). ఇప్పుడు భక్తిని గూర్చి చెప్పబోతున్నాము అంటే, ఇంతవరకు ఏవేవో చెప్పాము. వాటిని చెప్పటం వల్ల కొంత అర్హత లభించింది అని భావం.

అతః = అందువల్ల. అందువల్ల అంటే అర్హత లభించినందువల్ల ఇక భక్తిని గూర్చి వివరించబోతున్నాం అని. అందువల్ల భక్తిని గురించి చెబుతున్నాం అంటే – ఎందువల్ల ?


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

- ❖ భక్తిమార్గం ద్వారానే భగవత్సాక్షాత్కారం పొందవచ్చు గనుక
- ❖ అన్నిమార్గాలలో భక్తిమార్గం చాలా సులువైంది గనుక
- ❖ అందరికీ అందుబాటులోనున్న మార్గం గనుక
- ❖ జ్ఞానం పొందటానికి కూడా భక్తి ఎంతో ఉపయోగం గనుక
- ❖ మీతోపాటుగా నేను కూడా ఈ భక్తిరసాన్ని త్రాగవచ్చు గనుక ఈ భక్తిని గూర్చి చెప్పబోతున్నాను అంటున్నాడు నారదమహర్షి.

వ్యాఖ్యాస్యామః = వివరిస్తున్నాము.

అంటే ఏదో అంతకుముందున్న గ్రంధాన్ని వివరించటం గాక, భక్తులస్వానుభ వాలను, నా అనుభవాలను తెలియజేయబోతున్నాను అని నారదమహర్షి అభిప్రాయం. ఎందుకంటే –

గ్రంధాలు రెండు రకాలు :

(i) అనుభవజ్ఞులు తమ అనుభవాలను లోక కళ్యాణం కోసం అందరికీ తెలియజేయటానికి గ్రంధాలు వ్రాస్తారు.

(ii) అనుభవజ్ఞులు వ్రాసిన గ్రంధాలను చదివి – అందులోని విషయాలను కొన్ని తొలగించి, కొన్నింటిని చేర్చి, కొత్త రూపాన్నివ్వటం రెండవ రకం. ఈ గ్రంధం స్వయంగా అనుభవాలే.

అనుభవజ్ఞులు తమ అనుభవాన్ని చెబుతుంటే వినటం, తెలుసుకోవటం ఎంతో అదృష్టం, గొప్ప అద్భుతం. కనుక ఈ శాస్త్రగ్రంధం భక్తుల అనుభవాలనుండి వచ్చినదేగనుక ఈ శాస్త్రం మనలో అద్భుతమైన మార్పులను తప్పక కలిగిస్తుంది.

– ఇక శాస్త్రంలోనికి దిగుదాము –



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

## సూత్రం : 2 : సాత్వ స్మిన్ పరమప్రేమ రూపా ||

సా = ఆ భక్తి; తు = అయితే (నిశ్చయముగా); అస్మిన్ = దీనిలో (పరమాత్మయందు); పరమప్రేమ రూపా = ఉత్తమమైన ప్రేమరూపంగా ఉన్నది.

**భావం :-** (ఇప్పుడు భక్తిని గురించి వివరించబోతున్నాం. ఎటువంటి భక్తిని గురించి ?) ఆ భక్తి అయితే భగవంతునిపై ఉత్తమ ప్రేమ రూపమైనది.

**వ్యాఖ్య :-** ఇంతవరకు భక్తి అంటే ఏదేదో అనుకున్నారు. అనుకుంటూ ఉన్నారు. ఏదో మనకు కష్టాలు వచ్చినప్పుడో; కోర్కెలు తీరాలనుకున్నప్పుడో మనం భగవంతునిపై చూపే ప్రేమయే భక్తి అని ఇంతవరకు భావన. కాని, అది నిజమైన భక్తి కాదు. భక్తి అంటే భగవంతునిపై ఉత్తమమైనప్రేమయే అని భావం.

తు = "తు" అనే అక్షరం ఇంతవరకూ చెప్పిన దాన్నికాక దానికి వ్యతిరేకమైన మరొక భావాన్ని చెప్పేటప్పుడు ఉపయోగిస్తారు.

మా అన్నయ్యగారి రెండో అబ్బాయి అయితే చాలా మంచివాడు – ఈ 'అయితే' ప్రయోగం ఒక్క విషయాన్ని మనకు తెలియజేస్తుంది. ఏమిటంటే 'అన్నయ్యగారి పెద్దబ్బాయి చాలా చెడ్డవాడు' అని. రెండవవాడు మాత్రం అలా కాదు చాలా మంచివాడు. అలాగే ఇక్కడ ఈ గ్రంధంలో నారదమహర్షి మనకు వివరించబోయే ఆ భక్తి అయితే ఏదో సామాన్యమైన ప్రేమగాదు. స్వార్ధం కోసం చూపే ప్రేమ కాదు. ఉత్తమోత్తమమైన ప్రేమ అని గ్రహించాలి.

భక్తి అంటే ఒకటి మామూలు ప్రేమ. స్వార్ధం కోసం చూపే ప్రేమ.
రెండవది ఉత్తమ ప్రేమ. ఏ స్వార్ధం లేని ప్రేమ.

ఇప్పుడు ఈ రెండవ దానిని గూర్చే ఈ గ్రంధం చెప్పబోతుంది అని –

ఇప్పటి వరకు సామాన్యులందరికీ – దాదాపు లోకంలో అందరికీ తెలిసిన భక్తి ఏమిటి? ఎలాంటిది?

కొందరు భయంతోనూ; కొందరు కామంతోను (కోరికలతోను) భగవంతుని దర్శిస్తారు, ఆశ్రయిస్తారు; ప్రేమిస్తారు; పూజిస్తారు, నైవేద్యాలు, మొక్కుబడులు చెల్లిస్తారు. భయం ఎందుకు? వచ్చిన కష్టం తొలగుతుందో లేదోనని; వచ్చిన జబ్బు తొలగిపోతుందో లేదోనని; అబ్బాయికి ఉద్యోగం వస్తుందో లేదోనని, అమ్మాయికి పెళ్లెప్పుడవుతుందోనని, బిడ్డలు పుడతారో పుట్టరో అని; ఇల్లుకడతానో కట్టనో అని; అలిగి పుట్టింటికెళ్ళిన భార్య వస్తుందో – రాదోనని; ఇన్ కం టాక్స్ దాడులనుండి తప్పుకుంటానో లేదోనని, వ్యాపారంలో కలిసొస్తుందో లేదోనని; ఎదురింటివాడు నాకంటే తగ్గుతాడా? తగ్గడా? అని, పరీక్షలలో పాస్ అవుతానా? లేదా అని – ఇలాగే ఎన్నో–ఎన్నెన్నో ...

ఇలాంటి సందర్భాలలో మన భయం పోవటానికి భగవంతుణ్ణి పూజిస్తాం; ఆరాధిస్తాం; మొక్కుకుంటాం; భజిస్తాం; స్మరిస్తాం, గుళ్ళూగోపురాలచుట్టూ తిరుగుతాం; ప్రదక్షిణలు చేస్తాం; అష్టోత్తరాలు, సహస్రనామపూజలు, కోటిబిల్వార్చనలు, ఆకు పూజలు... ఎన్నెన్నో చేస్తాం. ఇదొకరకం భక్తి – భయంతో కలిగిన భక్తి. ఇక రెండవది కామంతో భక్తి – అంటే – ఏ భయాలు, కొరతలు లేకపోయినా ఇంకా మంచి మంచి భోగాలననుభవించాలని కోరిక ఉంటుంది చాలామందికి. నెలకొక లక్షరుపాయల ఆదాయం రావాలని; పెద్దపెద్ద ఇండస్ట్రీలను పెట్టాలని, ముఖ్యమంత్రి పదవిగాని, ప్రధాని పదవిగాని కావాలని; లాటరిలో కోటిరూపాయలు తగలాలని, ఒక పెద్ద బంగళా కట్టాలని, తోటలు కొనాలని.... ఇలా....



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

వీరు కూడా తమ గొంతెమ్మ కోర్కెలు తీర్చుకోవాలాని, ఆ భగవంతుని చేరతారు, స్మరిస్తారు, పూజిస్తారు, భజిస్తారు, కొలుస్తారు. ఇది రెండవ రకం భక్తి. కామంతో భక్తి; కోరికలు తీర్చుకొనుటకు చూపే భక్తి.

ఈ రెండు రకాల భక్తి నిజమైన భక్తి కాదు. మరి ఏది నిజమైన భక్తి?

ఏది భగవంతుని సాక్షాత్కారానికి సహాయపడుతుందో–

ఏది అలౌకిక ఆనందాన్ని– నిత్యమైన, స్వచ్ఛమైన ఆనందాన్నిస్తుందో –

ఏది స్వార్థం అనేది లేకుండానే కలుగుతుందో –

ఏది త్యాగ బుద్ధిని మనలో కలిగిస్తుందో – అదేనిజమైన భక్తి.

అంతేకాదు, మరొక ముఖ్య విషయం కూడా "తు" శబ్ధప్రయోగంతో నారదమహర్షి మనకు తెలియజేస్తున్నాడు.

భాగవతంలో భయంతో కంసుడు నిరంతరం శ్రీకృష్ణుని స్మరించి ధ్యానించినట్లు; అందువల్ల అతడు ముక్తి పొందినట్లు చెబుతారు. భారతంలోను, భాగవతంలోను శిశుపాలుడు ద్వేషంతో నిరంతరం శ్రీకృష్ణుని మరువక స్మరించినట్లు; నిరంతరం అయననే తలచుకొన్నట్లు; చివరకు ఆయన చేతనే వధించబడి ముక్తిపొందినట్లు చెబుతారు. ఇలా ఎందరో భగవంతుని ద్వేషించి శత్రుత్వంతో నిరంతరం స్మరించి స్మరించి ఆయనలో లయమైనట్లు చెబుతారు. హిరణ్యకశిపుడు అలాగే శత్రుత్వంతో ముక్తినొందినట్లు కథలున్నాయి. వైరము, ద్వేషము, భయము మనస్సును గాఢంగా భగవంతుని యందు నిలుపుతాయని, కేవలభక్తి అంత గాఢంగా మనస్సును నిలుప లేదని కూడా కొందరు అంటూ ఉంటారు.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

అయితే ఈ సూత్రంలోని "తు" శబ్ద ప్రయోగాన్ని బట్టి నారదుని అభిప్రాయం పైన చెప్పిన దానికి వ్యతిరేకం. బుద్ధి భగవంతునియందు లీనమవటం ఎంతో ముఖ్యం. భయంతోనో, క్రోధంతోనో, ద్వేషంతోనో, భగవంతునియందు మనస్సు నిలిపినప్పుడే అంత ఫలితం కలిగితే, ఇక ప్రేమతో గనుక భగవంతునిపై మనస్సు నిలిపితే ఇక చెప్పాల్సిందేముంది? అంటే అలాంటి భక్తికన్న ప్రేమ రూపమైన భక్తి ఎంతో గొప్పది. ఇప్పుడు దానిని గురించియే నారదుడు చెప్పబోతున్నది. అందుకే శుకమహర్షి పరీక్షిన్మహారాజుతో – మహారాజా! శిశుపాలుడు భగవంతుని ద్వేషించి కూడా సిద్ధి పొందాడని చెప్పాను గదా! ఇక భగవంతుని శుద్ధమైన మనస్సుతో ప్రేమించినవాని సంగతిని ఏమని చెప్పగలను? అన్నాడు.

ద్వేషబుద్ధితో నైనాసరే భగవంతుని తలచుకొన్నవారు ముక్తినందుకున్నారని చెప్పటంలో పరమార్థం ఒక్కటే – ఎలాగైనా భగవంతుని స్మరించటం అనేదే ముఖ్య విషయమని తెలియజేయుటయేగాని, నిజంగా భగవంతుని ద్వేషించిన వారంతా ముక్తి నొందుతారని భావనగాదు, వారు ముక్తినొందుట నిజమూకాదు. భక్తితో భగవంతుని చేరిన వారికే ముక్తి – ద్వేషభావం అనేది భక్తికి-ప్రేమకు విరుద్ధమైనది. భక్తుని లక్షణాలలో మొదటిది "అద్వేష్టా సర్వభూతానాం"-ఎవరినీ ద్వేషించ రాదు అని.

అంతేకాదు భగవంతుని ద్వేషించినవారు ఆత్మఘాతకులై నశిస్తారని భగవంతుడే గీత(16-19)లో

Sam

శ్లో || తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషునరాధమాన్ |
క్షిపామ్యజస్రమశుభాన్ అసురీష్వేవయోనిషు ||

-ఇలానన్ను ద్వేషించే పాపులు, క్రూరులు అయిన మనుజాధములను అసురసంబంధమైన నీచయోనులందు విసిరేస్తుంటాను. వీరు ఈ సంసారసాగరంలోనే



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

కొట్టుమిట్టాడుతూ ఉంటారు" అన్నాడు – కనుక ద్వేషంతో కాక ప్రేమతోనే భగవంతుని దరిచేరాలి. అదే నిజమైన భక్తి.

అనేక గ్రంధాలు, అనేకమంది మహాత్ములు ఈ విషయాన్నే ధృవపరిచారు.

( 1 ) భగవంతుడు నావాడు అనే మమకారమే భక్తి అని ప్రహ్లాదుడు, నారదుడు, భీష్ముడు, ఉద్ధవుడు చెప్పారు.

( 2 ) ఇహలోక, పరలోక సుఖాలను కోరక భగవంతుని యందు మనస్సును లీనము చేయుటయే భక్తి అని గోపాలతాపిన్యుపనిషత్తు చెబుతున్నది.

( 3 ) మనస్సు ప్రేమతో తడిసి తైలధారలాగా భగవంతునిపై ప్రసరించాలి అని నారద పంచరాత్రం చెబుతున్నది.

( 4 ) అవివేకులు ఈ ప్రపంచంలో విషయాల ద్వారా కలిగే ఆనందం కొరకు ఎలా తపన పడుతుంటారో, భగవంతుని పట్ల అలాంటి తపన ఉంటే అదే నిజమైన భక్తి అని కొన్ని గ్రంధాలు చెబుతున్నాయి.

కనుక భక్తి అనేది భగవంతునిపై చూపే ప్రేమయేగాని ద్వేషంగాని, భయంగాని కాదు అని మనకు తెలియజెప్పటమే నారదమహర్షి యొక్క భావం.

పరమ ప్రేమ రూప:– ప్రేమగాక పరమ ప్రేమ రూపమనుటలో కూడా విశేషమున్నది. స్త్రీ పురుషుల మధ్య ఉండే అనురాగమును ప్రేమ అంటారు. కాని భగవంతునియందు చూపే ప్రేమ అలాంటిది గాదు. ఇది నిశ్చలమైనది, చలించనిది. స్త్రీ పురుషుల మధ్య ప్రేమ అపోహలతో, అపార్ధాలతో ఉంటుంది. కాని భగవంతుపై భక్తునికుండే ప్రేమ నిశ్చలమైనది. కనుకనే దీనిని పరమప్రేమ అని చెప్పడం జరిగింది



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

(1) భగవంతునియందు చూపేప్రేమలో అహంకారం ఉండదు; నీచభావాలు ఉండవు; భయం గాని, స్వార్థం గాని ఉండదు.

(2) భగవంతునిపై ప్రేమలో భక్తుడు తనను తాను మరచిపోతాడు. ఇంక ఏదీ గుర్తుండదు. అలాంటిదే పరమప్రేమ అనబడుతుంది. అట్టి పరమప్రేమను గూర్చియే ఈ గ్రంధంలో చెప్పబోయేది .

అస్మిన్ :- దీనియందు - అంటే నిర్వచించవీలులేని పరమాత్మను అస్మిన్ అను శబ్దం సూచిస్తున్నది. దీనియందు అంటే అది మగ-ఆడ-నపుంసక అనే భేదాలు లేనిది. ఇక్కడ-అక్కడ ఉండేదని-లేనిదని చెప్ప వీల్లేదు. అది అంతటా ఉండే పరమాత్మయే. అట్టి పరమాత్మయందు పరమ ప్రేమను చూపుటయే నిజమైన భక్తి, 'భక్తి సూత్రములలో' వివరించబోయే భక్తి.

నారదుడు పరాభక్తుని లక్షణాలుగా చెప్పిన లక్షణాలు భగవద్గీతలో స్థితప్రజ్ఞ లక్షణాలుగాను, గుణాతీతుని లక్షణాలుగాను, భక్తుని లక్షణాలుగాను, జ్ఞాని లక్షణాలుగాను చెప్పినవే. భారతంలోని అశ్వమేధపర్వంలో బ్రాహ్మణుని లక్షణాలు - సూత సంహితలోని ముక్తికాండలో చెప్పిన లక్షణాలు - ఇవన్ని నారదుని పరాభక్తునికి చెప్పిన గుణాలే. దీనినిబట్టి నారదుని పరాభక్తి ఎట్టిదో తెలుస్తుంది.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

http://www.srichalapathirao.com/catalog

"శ్రీ నారద భక్తి సూత్రములు"గ్రంథంపై పూజ్య గురుదేవులు "శ్రీ దేవిశెట్టి చలపతిరావుగారు" చేసిన వ్యాఖ్య 200 పేజీలకు పైగా ఉన్న పుస్తకములు మా వద్ద లభించును

Ebooks మీరు DOWNLOAD చేసుకొనుటకు రూ.200/- లేదా పుస్తకమును మేము మీ ఇంటికి పంపాలంటే (courier ఖర్చులు అదనం కలిపి) ONLINE లో చెల్లించుటకు -

Click & Pay us through Paytm : Paytm

http://srichalapathirao.com/images/paytm_QR_WWWSRICHALAPATHIRAOCOM.png

లేదా

Pay us through Net Banking : HDFC BANK

http://srichalapathirao.com/PDFs/Bank.pdf

మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్లకు ఫోన్ చేయగలరు

అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

http://www.srichalapathirao.com/catalog

WWW.SRICHALAPATHIRAO.COM